మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | శనివారం | 09-08-2025 | సంపుటి : 14 | సంచిక :64 | పేజీలు :8 | వెల : 3 రూ |
| RangaReddy | Saturday | 09-08-2025 | Volume :14 | Issue:64 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066





# వారికి నో జీరో టికెట్

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ప్రాంతానికి చెందినవారు అయితే ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఉచితంగా ప్రయాణించొచ్చు. అందుకోసం ఆధార్ కార్డు చూపిస్తే సరి. కండక్టర్ జీరో టికెట్ జారీ చేస్తారు. అయితే ఇటీవల ఈ పథకానికి సంబంధించి కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అర్హులు ఆధార్ కార్డ్స్ అప్ డేట్ చేయకుంటే.. జీరో టికెట్స్ ఇవ్వలేం అని.. కండక్టర్లు స్పష్టం చేస్తున్నారు. ఈ కారణంగా ప్రయాణించే మహిళలు, ఆర్టీసీ కండెక్టర్ల మధ్య వాగ్వాదాలు కామన్ అయ్యాయి. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి సంబంధించి అధికారులు కీలక సూచనలు చేశారు.

రాష్ట్రంలో చాలామంది వినియోగిస్తున్న ఆధార్ కార్డ్ మీద రాష్ట్రం పేరు వద్ద ఆంధ్రప్రదేశ్ అనే ఉంది. ఆ ఆధార్ కార్డులు రాష్ట్రం విడిపోకముందు జారీ అయినవి కావడంతో.. అవి అప్పటి నుంచి అలానే ఉన్నాయి. దీంతో వాటిని అప్ డేట్ చేయించి.. అక్కడ తెలంగాణ అని మార్చాలని.. అలా అయితే జీరో టికెట్స్ జారీ చేస్తామని కండక్టర్లు స్పష్టం చేస్తున్నారు. మరికొందరు అయితే ఆధార్ కార్డ్స్‌పై ఫోటోలు అప్ డేట్ చేయించడం లేదు. ఏప్పుడో 10, 15 ఏళ్ల క్రితం కార్డు జారీ చేసిన సమయంలో ఉన్న ఫోటోలే ఉన్నాయి. దీంతో కండక్టర్లు ప్రయాణించేవారిని అప్పటి ఫోటోలతో పోల్చలేకపోతున్నారు. దీంతో టికెట్లు ఇవ్వమని కండక్టర్లు చెప్పడం.. ఎందుకు ఇవ్వరని మహిళలు గొడవ పెట్టుకోవడం జరుగుతుంది. ఇప్పటివరకు బాగానే పని చేశాయి కదా.. ఇప్పుడేంటి సమస్య అని కొందరు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. దీంతో ఆధార్ కార్డ్స్ అప్ డేట్ చేసుకోవడం చాలా సులభమైన పని అని.. అది చేయకుండా ఆర్టీసీ సిబ్బందితో దురుసుగా వ్యవహరించడం.. దుర్భాషలాడటం కరెక్ట్ కాదన్నది ఆర్టీసీ వెర్షన్. అందుకు అప్ డేట్ చేస్తేనే మంచిదని వారి సూచన.

కాగా ఆధార్ కార్డ్స్‌ను రెండు రకాలుగా అప్ డేట్ చేసుకోవచ్చు. అడ్రస్ మార్చాలనుకుంటే.. ఆధార్ సెంటర్లలో లేదా ఆన్‌లైన్‌లో 'మై ఆధార్ పోర్టల్' ద్వారా ఛేంజ్ చేయవచ్చు. ఇక ఫొటో, బయోమెట్రిక్ అప్డేట్ కోసమైతే ఆధార సెంటర్లకు తప్పనిసరిగా వెళ్లాల్సిందే.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు..





ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మీ ఆరోపణల్లో కొంతైనా నిజం ఉందో లేదో నిరూపించాలని సవాలు విసురుతూ.. బండి సంజయ్ కు అధికారికంగా లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో నా పై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పటికీ బండి సంజయ్‌కు తెలివితేటలు ఎలా పనిచేస్తాయో అర్థం కావడం లేదంటూ ఎక్స్ వేదికగా భగ్గుమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అతడి నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయి. ఇంత చౌకబారు ఆరోపణలు చేయడం, థర్డ్ క్లాస్ ప్రకటనలు చేయడం అతడికి కొత్త కాదని విమర్శించారు. బండి సంజయ్.. నీకు అధికారికంగా లీగల్ నోటీసు పంపిస్తున్నా.. నువ్వు చేసిన ఆరోపణలు నిజమని నిరూపించకపోతే న్యాయపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం



హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు.ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## అమిత్ షా ఆగ్రహం



సీతామర్హి (బీహార్), ఆగస్టు 8 : బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%)ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్ కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇవాళ (శుక్రవారం) అమిత్ షా బీహార్ లో పర్యటించారు. సీతామర్హి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా బీహార్‌లో ప్రతిపక్ష పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్ లపై అమిత్ షా విరుచుకుపడ్డారుచొరబాటుదారులు వారి ఓటు బ్యాంకు అని.. అందుకే ప్రతిపక్ష పార్టీలు %ూ×=% ని వ్యతిరేకిస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఈ ఎస్ఐఆర్ అనే ప్రక్రియ దేశంలో మొదటి సారి జరగడం లేదని, ఈ విధానాన్ని మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారని కేంద్ర మంత్రి చెప్పారు. 'బీహార్‌లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. నేను ఇక్కడికి వచ్చేముందు నన్ను విలేకర్లు %ూ×=% గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. అయితే, దీని గురించి నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. మనం ఓటర్ల జాబితా నుండి వలస దారులను తొలగించకూడదా? లాలూ

2 లో

## బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

హైదరాబాద్, ఆగస్ట్ 08: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని



స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## ట్రాఫిక్ అలర్ట్..



హైదరాబాద్: నగరంలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ్యే అవకాశం ఉంది.

2 లో

## మెదక్ జిల్లాలో దారుణం..



మెదక్, ఆగస్ట్ 08: కన్న తండ్రి అయి ఉండి సభ్య సమాజం తలదించుకునే పని చేశాడు. 10 ఏళ్ల కన్న కుమార్తెపై ఆ తండ్రి ఆగమయ్య (35) పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆ బాలిక బయటకు చెప్పుకో లేకపోయింది. అయితే ఆ బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. దీంతో ఏం జరిగిందంటూ ఆ బాలికను కన్నతల్లి ఆరా తీసింది. కన్న తండ్రి తనపై జరిపిన అఘాయిత్యాన్ని కన్నతల్లికి ఆ బాలిక కన్నీటితో చెప్పింది. దాంతో ఆ కన్నతల్లి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ ఘటన మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం మండలంలో చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో భర్త ఆగమయ్యపై అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. పోలీసులు వివిధ సెక్షన్ల కింద అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా ఆగమయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వైపు వైద్య పరీక్షల నిమిత్తం బాలికను మెదక్ జిల్లా ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. తన భర్తను కఠినంగా శిక్షించాలని ఆమె పోలీసులను కోరింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. ఈ దారుణానికి ఒడిగట్టిన వారికి కఠినంగా శిక్షించాలని ఆ కన్నతల్లి పోలీసులను ప్రాధేయపడింది.

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

ఎందుకిలా అంటే..
బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. అంతేకాదు.. అందుకు సంబంధించిన ఓ ఆడియో సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సరిగ్గా అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అబ్రహం.. ఇప్పటికే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వారిద్దరు బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖారరైనట్లు తెలుస్తోంది.పార్టీని ముంచిన లేఖ..
ఇంకోవైపు.. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభ సక్సెస్ అయింది. ఆ కొద్ది రోజులకే తన తండ్రి,బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ లేఖలో పలు అంశాలపై ఆమె చర్చించింది.
అంతేకాకుండా.. మాజీ సీఎం కేసీఆర్ చుట్టు దయ్యాలు చేరాయంటూ ఆమె వ్యాఖ్యానించింది. దీంతో ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు.. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు సంధించాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గంగా చోటు చేసుకున్న పరిణామాలన్నీ.. ఈ విమర్శలతో బహిర్గతమైనట్లు అయింది.భవిష్యత్తుపై నమ్మకం లేక..!
అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికల్లో అసలు సిసలు సూత్రధారి ఎవరనేది ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆ పార్టీలోని పలువురు నేతల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

# అమిత్ షా ఆగ్రహం

ప్రసాద్ యాదవ్ ఎవరిని రక్షించాలనుకుంటున్నారు? బయటి నుండి వచ్చి బీహార్ ప్రజల ఉద్యోగాలు లాక్కునే బంగ్లాదేశీయులను మీరు రక్షించాలనుకుంటున్నారా?' అంటూ అమిత్ షా ఆర్జేడీ టార్గెట్ గా ప్రశ్నలు సంధించారు.అటు, కాంగ్రెస్ పైనా అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'రాహుల్ గాంధీ ఈ ఓటు బ్యాంకు రాజకీయాలను ఆపాలి. %ూ×=% దేశంలో మొదటిసారి జరగడం లేదు.. దీనిని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. ఇది 2003లో కూడా జరిగింది. వీళ్లంతా బీహార్ ఎన్నికల్లో ఓడిపోవడానికి కారణాలను వెతుక్కుంటున్నారు' అని అమిత్ షా అన్నారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలా వద్దా? భారతదేశంలో పుట్టని వారికి భారత రాజ్యాంగం ఓటు హక్కు ఇవ్వదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని మోసుకుంటూ తిరుగుతున్నాడు.. అయితే, ఆయన దానిని తెరిచి చదవాలి.' అని అమిత్ షా చురకలంటించారు.
చొరబాటుదారులు, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల ఓటు బ్యాంకు కాబట్టే వాళ్లు %ూ×=%ని వ్యతిరేకిస్తున్నారని అమిత్ షా అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో %చీణూ% భారీ మెజారిటీతో బీహార్‌లో తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.
ఇలా ఉండగా, బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (%ూ×=%) రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రతిపక్ష %×చీణ×ూ% బ్లాక్ సవరణ ప్రక్రియ పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపుకు దారితీస్తుందని ఆరోపిస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీలు బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణపై చర్చకు డిమాండ్ చేస్తున్నాయి.

# ట్రాఫిక్ అలర్ట్..

ఈ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే అవకాశం కూడా ఉంది. సాయంత్రం భారీ వర్షం కురిస్తే పలు ఏరియాల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. అమీర్‌పేట్, బేగంపేట్, రసూల్‌పురా, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, శిల్పారామం, నెక్టార్ గార్డెన్, మాదాపూర్ సీవోడీ, మాదాపూర్ ఐకియా, గచ్చిబౌలి బయోడైవర్సిటీ, కేపీహెచ్‌బీ దారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తవచ్చు. వాహనదారులు ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణించటం ఉత్తమం.భారీ వర్షాల కారణంగా నిన్న(గురువారం) హైదరాబాద్ నగరం నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలన్నీ నదుల్ని తలపించాయి. మణికొండ మున్సిపాలిటీలో పలు కాలనీలు నీట మునిగాయి. సెల్లార్లలోకి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరింది. పుప్పాల గూడలో 35 అడుగుల భారీ గోడ కూలింది. 2008లో శివాలయానికి రక్షణగా ఈ గోడ నిర్మించారు. వర్షాల కారణంగా గోడ కుప్పకూలింది. అంతేకాదు.. వరద ధాటికి మూడు ఇళ్లు కొట్టుకుపోయాయి. వాటిలో ఎవరూ లేకపోవటంతో ప్రాణనష్టం తప్పింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో ఐదు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో 9, 10 తేదీల్లో భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. ఇక, 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నివసించే మొగలయ్య(57) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. భాస్కర్, అగ్రవాసు, మహేష్ సుధాకర్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఇటీవల మృతి చెందిన రాములు చిత్రపటానికి మరియు సుగుణమ్మ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుగుణ శుక్రవారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సుగుణమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించి. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం దేవరుప్పుల గ్రామానికి చెందిన డీలర్ వర్ధ మాను రాములు ఇటీవల మృతి చెందగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి రాములు చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, తోటకూరి కిష్టయ్య, కారు పోతుల యాదగిరి, కారు పోతుల బిక్షపతి, తీగలసత్తయ్య, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లకు ,ఎర్రగడ్డ డివిజన్ బూత్ స్థాయి బాధ్యతలను కేటాయించి సమావేశం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ సారధ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నాము నేడు నిరుపేదలు బ్రతికే పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా చిరు వ్యాపారస్తుల నుంచి పెద్ద స్థాయి వ్యాపారాలు కూడా దెబ్బతినడం,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేస్తూ అభివృద్ధిని కేసీఆర్ ఏ విధంగా చేసి చూపించారో ఆ నాటి పరిపాలన గుర్తుకు తేవాలని, ప్రజలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగి వేసారి పోయారని తిరిగి మళ్ళీ జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ ,ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్,పగడాల శిరీష బాబురావు మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్ , మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు ,తూము శ్రవణ్ కుమార్ ఎర్రగడ్డకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బోనగిరి యాకస్వామి


**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి-డాక్టర్ రాజేందర్ రెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా,దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి ఝాన్సీరాజేందర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అన్నదాన ధాత మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోనగిరి యాకస్వామి.ఈ కార్యక్రమంలో, మండల ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ ఆకవరం నర్సింహారెడ్డి,మాజీ ఎంపిటిసిలు మహ్మద్ జాకీర్, బస్వ సోమయ్య,సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్,ఆయా గ్రామాల అధ్యక్షులు జోగు యాకన్న,ధరావత్ యాకన్న,తీగల వెంకన్న,భూక్య యాదన్న,మండల,గ్రామ నాయకులు కడారి అంజయ్య,వెంకన్న,వెంకటయ్య,బాలరాజు,నర్సయ్య,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.





**నమస్తే హైదరాబాద్** పొదిలి పట్టణ ప్రజలు అదృష్టం చేసుకున్నారు సార్ మీలాంటి ఆఫీసర్ రావడం స్నేహశీలి.. మృదుస్వభావి..మంచికి మారుపేరు.. సీఐగా బాధ్యతలు చేపట్టిన 11 లలోనే మండల ప్రజల మన్ననలు పొందుతున్న ఫ్రెండ్లీ సీఐ టి వెంకటేశ్వర్లు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు.. నిండు నూరేళ్లు, కోటి కాంతుల చిరునవ్వులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాను.

# పెద్దపులి దాడి రెండు ఎద్దుల మృతి.



**నమస్తే హైదరాబాద్** అర్ధవీడు మండలం:- పెద్దపులి దాడి రెండు ఎద్దుల మృతి. అర్ధవీడు మండలం, గన్నెపల్లి-వెలగలపాయ గ్రామాల సమీపంలోని పోలేరమ్మ కొండ (చింతమానుకుంట) నల్లమల అటవీ ప్రాంతం లో మేత కోసం వచ్చిన రెండు ఎద్దులపై పెద్ద పులి దాడి. ఎద్దుల విలువ 1,40,000 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు పులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు.......

# ప్రభుదేవ్ ను సన్మానించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**ధర్మసాగర్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర స్థాయి 1000 మీటర్స్ మిడ్ రిలే పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన, ప్రభుదేవ్ ను పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారుధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన,ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారుడు గంగారపు శ్రీనివాస్
ప్రశాంత దంపతుల కుమారుడు గంగారపు ప్రభుదేవ్,
10వ తరగతి సెయింట్ గాబ్రీయేల్ స్కూల్ ఫాతిమానగర్ నుండి
04-08- 2025 రోజుహన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన, సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ లో అండర్ 16 విభాగంలో 1000 మీటర్స్ రిలే పరుగుపందెం లో ప్రభుదేవ్ తన టీమ్,రక్షణు, సందీప్,రోహిత్ మొదటి స్థానం సాధించారు,
ఈ విషయం తెలుసుకున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ,ఈనెల 7 న (నిన్న) సాయంత్రం చింతగట్టులో జరిగిన సభలో ప్రభుదేవ్ ను పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ శాలువాతో ఘనంగా సన్మానించి,
త్వరలో జరుగబోయే జాతీయ స్థాయి పరుగు పందెంలో కూడ ప్రథమ స్థానంలో గెలుపొందాలని ఆశీర్వదించారు.

## చిలుకానగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

### - పండుగ సాయన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి






**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లోని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ పంగ సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారి కావలి నరసింహ ముదిరాజ్, ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో మహనీయుడు పండుగ సాయన్న జయంతి ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాండూరి శ్రీనివాస్, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు, ముఖ్య సలహాదారులు, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి పండుగ సాయన్న జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న పోరాటం కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం సాగిన పోరాటం అన్నారు. పండుగ సాయన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు

## చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సుడిగాలి పర్యటన

### - అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ బన్నాల






**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ లోని పలు బస్తీల్లో కాలనీలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు, బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు.డివిజన్ లో నీ న్యూ రామ్ నగర్ కాలనీ , యాదగిరి రేషన్ షాప్ వీధిలో (10) పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు,అనంతరం శివాలయం వీధిలో బొడ్రాయి ప్రాంతం, పెద్ద మస్జీద్ ప్రాంతం, మరల మైసమ్మ ఆలయం ప్రాంతం, తెలంగాణ తల్లి విగ్రహం వెనకాల ప్రాంతం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతం, నాగదేవత ఆలయ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లను, పలు సిసి రోడ్లను, సీవరేజ్ లైన్ లను పరిశీలించడం జరిగింది, అనంతరం బాగా దెబ్బతిన్న పైప్ లైన్ లను, సిసి రోడ్లకు సీవరేజ్ పైప్ లైన్లకు యుద్ధ ప్రాతిపదికన నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ సందర్భంగా బస్తీ వాసులతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ నుంచి నిధులను వెచ్చించి వీలైనంత త్వరలో పరిశీలించిన పనులు అన్నిటినీ కూడా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకుండా జగన్, మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, రామ్ రెడ్డి, ఎండి షఫీ,ఎండీ. గౌస్, సకినాల చందు, ఎండీ హమీద్,ఫరీద్, సూరజ్,మొయినుద్దీన్, బస్తీ మహిళలు శారద, చంద్రకళ, జహీదా బేగం, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలి



**నమస్తే హైదరాబాద్ ):** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులందరూ కూడా తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాల్సిందిగా కోరడమైనది.మీ గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం నందు సంప్రదించి పంట నమోదును చేయించుకోవాల్సిందిగా కోరడమైనది.పంట నమోదును చేయించుకొని ఎడల మీ పంటల ఉత్పత్తులను అమ్ముకొనుటకు పంట నమోదు తప్పనిసరి మరియు పంటల బీమా పథకాన్ని ఆగస్టు 14 తేదీ వరకు పొడిగించడం అయినది కావున రైతు సోదరులు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించవలసిన కోరడమైనది.పత్తి పంటకు ప్రీమియం ఎకరాకు 1900 రూపాయలు కంది పంటకు ఎకరాకు 40 రూపాయలు మిరప పంటకు ఎకరాకు 360 రూపాయలు ప్రీమియంను చెల్లించవలెను. ఇన్సూరెన్స్ నమోదు చేయుటకు కామన్ సర్వీస్ సెంటర్ లేదా పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకు మరియు ప్రజాసేవ కేంద్రంను సంప్రదించగలరు. మరియు అన్నదాత సుఖీభవ డబ్బులు పడినవారు గ్రీవెన్స్ ఓపెన్ చేసి ఉన్నారు కావున మీ యొక్క రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి మీయొక్క గ్రీవెన్స్ ని నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## స్నేహపురి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ లో ఐదు లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు.చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది దానికి కార్పోరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేజే ఎన్ భూపాల్ రెడ్డి, వెంకటస్వామి, భూమయ్య, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం నాకు మరో జన్మనిచ్చింది



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రమాదవశాత్తుగా బిల్డింగ్ పై నుండి గోడ కూలి మాగి ఉపేంద్ర కాలు విరగడం జరిగింది. మాగి ఉపేంద్రను జనగాం సాయి కృష్ణ నర్సింగ్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా కాలికి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల పునరుజన్మ పొందానని నా వద్ద ఆపరేషన్ కోసం హాస్పిటల్ వారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎంతో మేలు జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఉండడం వల్ల నాలాంటి ప్రతి పేద వాళ్లకు ఉపయోగపడుతుందని అన్నారు. హాస్పటల్లో ఉన్నన్ని రోజులు భోజనం సదుపాయం కల్పించి మందులు కూడా ఉచితంగా ఇచ్చారని తెలిపారు. ఈ పథకం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక వరం అని కొనియాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శ్రీ మిత్ర పరశురాములు,తదితరులు, పాల్గొన్నారు.

## నాగారంలో గంజాయి పట్టివేత ...?

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 08)** ఆర్టీసీ బస్సులో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, సుమారు 9 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే సూర్యాపేట నుంచి జనగాం వెళుతున్న ఆర్టీ బస్సులో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు బ్యాగులో సుమారు 9 కేజీల గంజాయి తీసుకొని సూర్యాపేటలో జనగాం బస్సు ఎక్కి ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో వారు నాగారంబంగ్లా ఎక్స్‌రోడ్డు వద్ద బస్సు దిగి అనుమానితంగా సంచరిస్తు తుంగతుర్తి వైపు బస్సులో వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 9కేజీల గంజాయి పట్టుబడ్డట్లు సమాచారం. కాగా ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా దృవీకరించాల్సివుంది.

## శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ రాఖీ పండుగ శుభాకాంక్షలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావాన్ని ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సాంప్రదాయమని మంత్రి అన్నారు. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగ. రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలు సహోదర తత్వాన్ని మరింత పెంచుతుందని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.

## ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 08)** ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేసి, ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంట పొలాలకు నీళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుడిపురి వెంకటేశ్వర్లు, కడియం కుమార్, దేవరకొండ యాదగిరి, కందే బిక్షం, తంగెళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పేద వైద్య విద్యార్థుల ఫీజులు చెల్లిస్తానన్న ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్):** మెడికల్ కళాశాల కన్వీనర్ కోటా లో ఎంబీబీఎస్ సీటు సాధించిన అర్హత కలిగిన నియోజకవర్గ పరిధిలోని పేద విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ చదువుకు అయ్యే ఫీజు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్ల పరిధిలో వైద్య విద్య అభ్యసించే విద్యార్థులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని కోరారు. వివరాలకు ఎమ్మెల్యే కార్యాలయంలోని రఘు (పి.ఎ) 97036 99999 ఫోన్ నెంబర్లు సంప్రదించి వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

## జేవివి సభ్యత్వం నమోదుని ప్రారంభించిన గుడికందుల రమేష్



**ధర్మసాగర్ ఆగస్టు 8 (నమస్తే హైదరాబాద్):** ఉమ్మడి ధర్మసాగర్ మండల అధ్యక్షుడు గుడికందుల రమేష్ ఆధ్వర్యంలో జెవివి సభ్యత్వాన్ని ఈరోజు వేలేరు , ధర్మసాగర్ మండలంలో నిర్వహించడం జరిగింది. ఇందుమూలంగా ధర్మసాగర్లో 20, వేలేర్లోని గురుకుల పాఠశాలలో దాదాపు 30, పీచరలో 25 సభ్యత్వాలు ఇవ్వడం జరిగింది. ఇందుమూలంగా గుడి కందుల రమేష్ మాట్లాడుతూ దేశంలో అనేక రకాలైన మూఢనమ్మకాలు ఉన్నాయి వాటిని తొలగించడం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దానితోపాటు ప్రతి విషయంలో కూడా వెనుక సైన్స్ ఉంటుంది అందరు కూడా సైన్స్ ను నమ్మాలనీ కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ మరియు వేలేరు మండలాల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ రంగాల నిపుణులు అందరూ కూడా జీవివి సభ్యత్వాన్ని తీసుకొని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుదర్శన్, శ్రీహరి, రవి మో.. వారు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధర్నాకు సంఘీభావం తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన మహా ధర్నా లో ఉద్యమానికి మద్దతుగా వెళ్లిన మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బోరంపేట కృష్ణ తదితరులు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మహాధర్న వేదికపై కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ఢిల్లీకి వచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అగ్రనాయకులు పాల్గొన్న ఉద్యమం విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు అన్ని విధాల కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నేతలకు హామీ ఇచ్చారు.

## వరుస అల్పపీడనాలు.. ఏపీకి భారీ రెయిన్ అలెర్ట్.. ముఖ్యంగా ఈ జిల్లాలకు..



ఉత్తర అంతర కర్ణాటక ప్రాంతం , దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ పై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సగటు సముద్ర మట్టానికి 1.5 %ు% 3.1 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తర శ్రీలంక వరకు తమిళనాడు తీరం మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉత్తర-దక్షిణ ద్రోణి విస్తరించి ఉంది. ఆగష్టు 13, 2025 నాటికి వాయువ్య బంగాళాఖాతం , దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది.

## ముంపు కాలనీలలో పర్యటించిన బిజెపి నాయకులు- అండగా ఉంటామని హామీ

### - ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో





**ఉప్పల్, ఆగస్టు 8 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మల్లారెడ్డి సూచన మేరకు శుక్రవారం ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలను ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారునేని ఫణీంద్ర ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర మాట్లాడుతూ హైదరాబాద్ లో వర్షం పడితే చాలు రోడ్లను వరద ముంచెత్తుతుందని, గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కుండపోత వర్షం పడడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రోడ్లపై ట్రాఫిక్ జామ్ వాహనాలు గంటలకు వచ్చి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వర్షం వరద సమయంలో ఏదైనా సహాయం అవసరమైతే సంప్రదించాలని సూచిస్తూ అధికారులు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్లు ప్రకటించారు. ఉప్పల్ డివిజన్లోని పలు ముంపు ప్రాంతాలైన కావేరి నగర్, సౌత్ స్వరూప్ నగర్ కాలనీ, మల్లికార్జు నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ అలాగే ఉప్పల్ డివిజన్ నుండి చిలుకా నగర్ వెళ్లే రహదారి పర్యటించడం జరిగింది. కాలనీ వాసులకి అక్కడ ఉన్న కొంతమంది యువకులకు హెల్ప్ లైన్ నెంబర్లు ఇస్తూ అలానే ఒకవేళ హెల్ప్ లైన్ నెంబర్ గనుక పని చేయని పక్షంలో ఖచ్చితంగా ఉప్పల్ డివిజన్ బిజెపి ఆర్మీ మీ తోడు ఉంటుందని చెప్పి డివిజన్ సంబంధించిన బిజెపి నాయకుల ఫోన్ నెంబర్లు ఇచ్చి వారికి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యక్షురాలు నామ అనిత , బిజెపి సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, పద్మ, ఆడెపు రమేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచర్లలో త్రిధ కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్..






**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిధ కిచెన్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి , పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మీసాల కృష్ణ, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు."త్రిధ కిచెన్" ప్రారంభం స్థానికులకు నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారం అందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## పర్వతాపూర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ..





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ నందు భక్తి శ్రద్ధల నడుమ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, యాసారం శ్రీనివాస్, కిరణ్ గౌడ్, మీసాల కృష్ణ, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కిరణ్ నాయక్, అమర్ పటేల్, అంజి తదితరులు పాల్గొన్నారు. పోచమ్మ దేవాలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వనులతో మార్మోగింది. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు భగవంతుని ఆశీస్సులు అందుకోవాలని కోరుకున్నారు.

## పీర్జాదిగూడలో "Turf & Treet" స్పోర్ట్స్ హబ్ ప్రారంభం





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్రికెట్, ఫుట్బాల్, పికిల్‌బాల్, ఈవెంట్స్ సౌకర్యాలతో కూడిన ఆధునిక "%ుబతీట ు ుతీవవ్%" స్పోర్ట్స్ హబ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, నాయకులు జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, కిరణ్ గౌడ్, కిరణ్ నాయక్, మీసాల కృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రముఖ అతిథులు క్రీడల ప్రాధాన్యత, యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ పెంపుదలకు ఈ హబ్ ఉపయుక్తమని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ అంకమ్మ తల్లికి శోభాయాత్ర





**నమస్తే హైదరాబాద్ :** అంకమ్మ తల్లికి చీర సారే సమర్పించిన ఆలయ కమిటీ కార్యదర్శి కర్నం శ్రీనివాసరావు దంపతులు
అంగరంగ వైభవంగా అంకమ్మ తల్లికి శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు
అంకమ్మ తల్లి శోభాయాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్న పెదకూరపాడు గ్రామంలోని తూర్పు వీధి మహిళలు

మండల కేంద్రమైన పెదకూరపాడు లో వేంచేసియున్న శ్రీ అంకమ్మ తల్లి కి శ్రావణమాస రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ కార్యదర్శి కర్ణం శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి చీర, సారే లతో శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఈ శోభాయాత్ర స్థానిక పోలేరమ్మ తల్లి ఆలయం నుండి ప్రారంభించి ఆలయంలో పూజలు జరిపి అక్కడ నుండి శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం వరకు మహిళా భక్తులంతా సామూహికంగా అమ్మవారికి పసుపు కుంకుమ చీర గాజులు పూలు పండ్లు ఫలహారాలు గోరింటాకు తదితర పూజా సామాగ్రి తో మేళ తాళాల ప్రదర్శనతో శోభాయ మానంగా శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ పూజారి రాములు ప్రత్యేక అలంకరణ గావించారు. ఆలయ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు వారి ధర్మపత్ని జ్యోతి లచే అమ్మవారి కి పూజారి సాయి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. తదుపరి పొంగళ్ళు పొంగించి టెంకాయలు కొట్టి అమ్మవారికి నైవేద్యాన్ని నివేదించి తమ మొక్కులను తీర్చుకొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అనంతరం ముత్తైదువులకు అమ్మవారి ప్రసాదంగా పూలు పండ్లు పసుపు కుంకుమ గోరింటాకు తాంబూలం తో కూడిన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీధర్ మరియు సభ్యుల పర్యవేక్షణలో విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం భజన మాస్టర్ కాకర్ల పరమేశ్వర రావు, తాళ్లూరి అశోక్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని భజన సమాజాల వారిచే భజనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ దుప్పటి చిన్న బాబు, కార్యదర్శి కర్నం శ్రీనివాసరావు, కోశాధికారి అత్తిపట్ల వీరాంజనేయులు, తదితర ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినం



**నమస్తే హైదరాబాద్ :** ు ,పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు చిరపరిచితులు, సేవాతత్పరత కలిగిన సన్నారెడ్డి సురేష్ రెడ్డి (సురేష్ రెడ్డి చికెన్ సెంటర్) కుమారుడు, డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినం శుక్రవారం జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే స్థానిక కోవూరు రోడ్డులో గల మానసిక వికలాంగుల కేంద్రంలో, కేక్ కట్ చేసి నడుమ తన పుట్టినరోజు ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా 70 మంది పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి సోదరుడు మోహన్ కిషోర్ రెడ్డి, స్నేహితులు, ఆత్మీయులు పాలుపంచుకున్నారు.

# రాఖీ అంటేనే అన్నా చెల్లెలి అనుబంధానికి... రక్షణ అదే ఈ రాఖీ బంధం....







**నమస్తే హైదరాబాద్ :** రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శాంతినికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీరు మాకు రక్ష...మేము మీకు రక్ష.. మనం అందరం దేశానికి,ధర్మానికి రక్ష అనే సందేశంతో కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి,తహసిల్దార్ ఇబ్రహీం,సర్కిల్ ఇనిస్పెక్టర్ నాగార్జున,ఎస్ఐ మాధవ రెడ్డి, సబ్ జైలు జైలర్ చంద్ర శేఖర్, ఆయ శాఖల సిబ్బంది, జైలు ఖైదీలకు పాటశాల చిన్నారులు రాఖీని కట్టి స్వీట్ తినిపించారు.అనంతరం రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ.. వెలకట్టలేని బంధాలు,అనుబంధాలను గుర్తుచేసేది రక్షాబంధన్ అన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు దేశభక్తిభావం,బంధాలు,అనుబంధాల విలువలు తెలియజేయాలని,ఆ దిశగా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సుజిత రెడ్డి,ఇంచార్జి కే. శశికళ, పాటశాల యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఇంటూరి కలకుధన్యవాదాలు.. బిజెపి నాయకులు ఉన్నం సింహాద్రి



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని అనంతసాగరం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఉన్నం సింహాద్రి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావులకు అనంతసాగరం ప్రజల తరపున సింహాద్రి ధన్యవాదాలను తెలిపారు. గతంలో అనంతసాగరానికి పొన్నలూరు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. చిన్న చిన్న గాలులకి విద్యుత్ అంతరాయం జరిగి ఆ గ్రామస్తులు ఇబ్బంది పడుతుండేవారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి, స్థానిక శాసనసభ్యులు దృష్టికి సింహాద్రి తీసుకుని వెళ్ళగా కందుకూరు సబ్ స్టేషన్ నుండి అనంత సాగరానికి విద్యుత్ కలెక్షన్ ఇచ్చారు. అందువలన విద్యుత్ కి ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జలజీవన్ మిషన్ లో భాగంగా రామతీర్థం నీటిని అనంత సాగరానికి తీసుకొని వస్తున్న ఇరువురుకు ధన్యవాదాలను తెలిపారు. అదేవిధంగా గతంలో గుంటలు పడి ఉన్న కందుకూరు నుండి విప్పగుంట వెళ్లే 2.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే అభివృద్ధి ఇదేవిధంగా జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అదను దాటుతోంది..




జిల్లాలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. వరి నారుమడులు ముదిరి పోతున్నాయని, నాటేతలకు అదనుదాటి పో తోందని దిగులు చెందుతున్నారు. అడపదడప కురిసే చినుకులు ఆరుతడి పంటలకు జీవం పోస్తున్నా, వరి సాగు మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ప్రాజెక్టుల్లో అంతంత మాత్రంగా నీటి నిలువలు ఉండగా, చెరు వులు, కుంటలు నీరు లేక వెలవెల బోతున్నాయి. ఆగ స్టు 20 నాటికి వరినాట్లు పూర్తి కావాల్సి ఉండగా, జిల్లాలో 50 శాతం మాత్రమే నాటేతలయ్యాయి. జూన్ 1 నుంచి శుక్రవారం వరకు జిల్లా సాదారణ వర్షపా తం 557.4 శాతం కాగా 353.5 శాతం మాత్రమే న మోదైంది. ఇది సాధారణం కంటే-37 శాతం తక్కువ అని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని భీమిని మం డలం తప్ప మిగతా 17 మండలాల్లో వర్షాభావ పరి స్థితులు నెలకొన్నాయి.

-ముదిరిపోతున్న నారుమడులు

జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం కాగా వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం ఇప్పటికి 84,245 ఎకరాల్లో మాత్రమే నాట్లు వేసుకున్నారు. బో రు నీటి సౌకర్యం ఉన్నవారు, ప్రధాన కాలువలకు ద గ్గర ఉన్న రైతులు మాత్రమే నాట్లు వేసుకోగా, మిగతా రైతులు నాట్లు వేసేందుకు ధైర్యం చేయడం లేదు. ఫలితంగా వందల ఎకరాల ఆయకట్టు పొలాలు బీళ్లు గా దర్శనం ఇస్తున్నాయి. కొందరి నారుమడులు ఎండి పోగా, మిగతావా రివి ముదిరిపోతున్నాయి. భీమిని, తాండూరు, కాసిపేట మండలాల్లో ఇప్పటికి వరినాట్లు 200 ఎకరాలు కూడా దాటలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. సాధార ణంగా 20 రోజుల నుంచి నెల రోజుల వయసు గల లేత నారు వేసుకుంటే ఆశించిన దిగుబడులు వస్తా యి. ముందుగా విత్తనాలు వేసుకున్న రైతుల నారు వ యసు నెలన్నర దాటి ముదిరిపోయింది. ఆ నారు వేసు కుంటే పిలుకలు రావని.. వేల రూపాయలు ఖర్చు చేసి ముదురు నారు వేసిన ప్రయోజనం ఉండదని రైతు లంటున్నారు. వర్షం పడకపోతుందా అనే దింపుడు క ళ్లం ఆశతో కొందరు రైతులు మరోసారి విత్తనాలు చ ల్లుకుంటున్నారు. మరికొందరు ప్రత్యామ్నాయ పంటలు వేయాలనే ఆలోచనలో ఉ న్నారు.

-నిండని చెరువులు.. కుంటలు

వేసవి ఎండలకు ఎండిన చెరువుల్లో ఇంతవరకు నీ రు చేర లేదు. ప్రాజెక్టుల్లో సైతం ఆశించిన స్థాయి నీటి నిల్వలు రాలేదు. భారి వర్షాలు కురిసి వరదలు పారితే తప్ప కుంటలు, చెరువులు, ప్రాజెక్టులకు నీరు చేరదు. రెండు నెలల వానాకాలంలో భారి వర్షాలు లేక పోవడం తో జలాశయాలు వెలవెలబోతున్నాయి. ప్రతి సీజన్‌లో ఈ సమయానికి చెరువులు నిండి మత్తళ్లు దూకేవి. కా లువల నిండా నీళ్లు పారేవి. కాని ప్రస్తు తం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొన్ని చెరు వుల్లో తూములకే నీరందని దుస్థితి ఉంది. ఇతర పం టల్లా కాకుండా వరిలో నారు పోసిన నాటి నుంచి గింజకట్టి గట్టిపడే వరకు ప్రతి నిత్యం నీటి తడులు అవసరం అవుతాయి. ప్రస్తుతం జలాశయాల్లోని నీటి నిల్వలు ఆఖరు వరకు నిరందించే పరిస్థితిలో లేవు. దీంతో చెరువులు, ప్రాజెక్టుల ఆయకట్టు రైతులే వరి సాగుపై సందిగ్ధంలో ఉండగా, ఆకసాయి రైతులు పూర్తిగా ఆశలు వదులుకున్నారు.

-ప్రత్యామ్నాయం వైపు..

ధైర్యం చేసి వరినాట్లు వేద్దామన్నా రైతులను ఖ ర్చులు భయపెడుతున్నాయి. నాటేసినాక సాగు నీరం దకపోతే పెట్టుబడులు మునుగుతామని వెనుకడుగు వేస్తున్నారు. ట్రాక్టర్‌తో దమ్ము కొట్టేందుకు ఎకరానికి రూ. 6 వేల నుంచి 7 వేల వరకు వసూలు చేస్తున్నా రు. నాటు వేసే కూలీలు రూ. 5 వేలు తీసుకుంటు న్నారు. దుక్కిలో వేసే డీఏపీ, సూపర్ లాంటి ఎరువు లు, ఇతర కూలీలకు మరో రూ. 3వేల వరకు వ్య యం అవుతోంది. ఇవన్ని ఖర్చులు పెట్టి నాట్లు వేస్తే పంట పండటం దేవుడెరుగు పెట్టుబడి నష్టపోతామని రైతులంటున్నారు. మరో వారం పది రోజులు వేచిచూ సి ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలు వేసుకోవడం మంచిదనే ఆలోచనలు రైతులున్నారు.

నారుమడి ఎండిపోతోంది

-ఓరగంటి బాపు, నెన్నెల

కుమ్మరివాగు ప్రాజెక్టు ఎడమ కాలువ ఆయకట్టులో నాకు మూడు ఎకరాల పొలం ఉ ంది. ప్రాజెక్టు తూ ముకే నీరు అందడం లేదు. కాలువలో నీటి బొట్టు రా వడం లేదు. నారు మడి తయారు చేసుకొని 40 రోజు లు అవుతోంది. వర్షాలు లేక నారంతా ఎర్రబారి ఎండి పోతోంది. సాగునీరు ఉంటే నాట్లు పూర్తి చేసు కునే వాల్లం. ఇప్పటికి పొలం పచ్చబడేది. కలుపు తీసే వాల్లం. వాతావరణ పరిస్థితి చూస్తే ఈ ఏడు వరి నాట్లు వేసే పరిస్థితి లేదు.

# పాత్రికేయుని కుమార్తె డా.ప్రతిభకు ప్రముఖుల ఆశీర్వచనాలు



**నమస్తే హైదరాబాద్ :** ,సీనియర్ పాత్రికేయులు కామేపల్లి రమణయ్య భిక్షావతిల కుమార్తె డాక్టర్ ప్రతిభ వివాహ సందర్భంగా శుక్రవారం పలువురు ప్రముఖులు ఆమెను కలసి ఆశీర్వదించారు. డాక్టర్ ప్రతిభకు బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపాలిటీ ఓలేటి మధుసూదన్ రావు కుమారుడు డాక్టర్ అవినాష్ తో శనివారం రేపల్లెలో వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో కందుకూరులోని సాయి నగర్ లో వధువు స్వగృహంలో వ లేటివారిపాలెం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ చెన్నకేశవులు, ఇన్చార్జి పోకూరు పశు వైద్యశాల వైద్య అధికారి ఎస్. సుధాకర్ పలువురు హాజరై వధువును అక్షింతలను వేసి ఆశీర్వదించారు.

# ఎంఈఓ -1 గా కనపర్తి మాల్యాద్రి



**నమస్తే హైదరాబాద్ :** మండల విద్యా శాఖాధికారి-1 గా కనుపర్తి మాల్యాద్రి మండల అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు సమక్షంలో శుక్రవారం ఉదయం విధులలో చేరారు. ఇటీవల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లను మండల విద్యాశాఖ అధికారులుగా నియమించే క్రమంలో కొండేపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎస్.ఏ తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న కె.మాల్యాద్రిని లింగసముద్రం మండల ఎం.ఈ.ఓ-1 గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని, అందుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# చిలుకూరు లో భారీ వర్షం పొంగిన వాగులు వంకలు

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో గత రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు దాదాపు రెండు గంటలు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి చెరువులు పూర్తిగా నిండి అలుగు పార్తున్నాయి. అలుగులు పారుతూ వరద ఉధృతికి వాగులు వంకలు పొంగి పక్కన ఉన్న పంట పొలాల్లో ఇసుకమేటలు పెట్టాయి. చిలుకూరు కొత్తచెరువు నుంచి అంతరంగ వాగు ద్వారా నారాయణపురం చెరువుకు భారీగా వరద రావడంతో నారాయణపురం చెరువు పూర్తిగా నిండిపోయింది. ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అధికారులు సూచించారు.



## మద్యం తాగిన వ్యక్తికి రూ.1000 జరిమానా




**నమస్తే హైదరాబాద్ :** కొమరోలు మండలంలో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన ఓ వ్యక్తికి గిద్దలూరు కోర్టు గురువారం రూ.1,000 జరిమానా విధించారు. ఎస్సై జె.నాగరాజు బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేశారు. కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి భరత్ చంద్ర విచారణ అనంతరం జరిమానా విధించినట్లుగా ఎస్ఐ నాగరాజు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.....

## ఘనముగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు మండలం మాచవరం లో ఉన్న అయ్యలరెడ్డి కొండ న సామూహిక వరలక్ష్మి వ్రతం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో దాదాపు 1000 మంది పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. తదుపరి అందరికీ అన్న ప్రసాద వితరణ జరిగి%శీ%ది. కొండారెడ్డి దంపతులు గ్రామ ప్రజల సహకారం తో వైభవంగా జరిగి%శీ%ది.ఈ కార్యక్రమంకు సహకరించిన మాజీ మంత్రి మానుగుంట మహీధర రెడ్డి , దాత లకు ధన్యవాదములను తెలియ జేశారు.

## నకిలీ వార్తలు - తప్పుడు సమాచారాల నివారణపైపం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న -



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ తనిఖీ యూనిట్ల సమాచారంతో ఇంటర్నెట్ లో నకిలీ వార్తలు , తప్పుడు సమాచారాలు ఇచ్చే అన్ని ప్రసార మాధ్యమాలు, నిర్వహిస్తున్న కంపెనీలు – వ్యక్తుల గుర్తింపు, వసూలుచేసిన మొత్తం ప్రైవేటు తనిఖీ యూనిట్ల వినియోగం గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయక మంత్రి, డా. యల్. మురుగన్ సమాదానమిస్తూ %–%తప్పుడు సమాచార వెబ్ సైట్ల వలన సామాజిక నిర్మాణం దెబ్బతినే అవకాశం వున్నదని దేశ సార్వభౌమాధికారం, రక్షణ, సమగ్రత, రాష్ట్ర ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని అలాంటి వెబ్ సైట్లను అడ్డుకోడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ను ప్రభుత్వం జారీచేసిందని తెలిపారు. కేంద్రానికి సంబంధించి వచ్చే నకిలీ వార్తలను అడ్డుకోడానికి కేంద్ర సమాచార ప్రసార శాఖ వాస్తవ తనిఖీ యూనిటును 2019 నెలకోల్పిందని, నకిలీ వార్తల యదార్ధతను యూనిటు పరిశీలించి, యదార్థాన్ని తన సామాజిక మాధ్యమ వేదికలలో ఉంచుతుందని తెలిపారు.యదార్ధ సేకరణకు ప్రైవేటు తనిఖీ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటుచేయలేదని, తప్పుడు సమాచారాల పరిష్కరణకు ఇతర చట్టపర నిభందనలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వార్తా పత్రికలు, టెలివిజన్ డిజిటల్ మాధ్యమాలు జర్నలిస్టిక్ ప్రవర్తన నిభందనలకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేబుల్ టెలివిషన్ నెట్ వర్క్ రెగ్యులేషన్ చట్టం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ క్రింద రూపొందించిన నిభందనలకు తప్పక కట్టుబడివుండాలని నిభందనలను అతిక్రమించిన వాటిపై విచారణ జరిపి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలియజేశారు.

## కాపునాడు జిల్లా కోఆర్డినేటర్ గా చెంగలశెట్టి సుధాకర్



**నమస్తే హైదరాబాద్ :** నగరంలోని కాపునాడు కార్యాలయంలో ప్రకాశం జిల్లా కాపునాడు కార్యాలయం లో శుక్రవారం సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు పోగుల మల్లికార్జునరావు అధ్యక్షతన ఈ సమావేశంలో ఒంగోలు నియోజక వర్గం , సంతనూతలపాడు కొండేపి నియోజకవర్గాల కోఆర్డినేటర్ గా నియమిస్తూ నియామక పత్రంలను అంద జేశారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా కాపునాడు జనరల్ సెక్రెటరీ దాసరి పిచ్చయ్య నాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో కన్వీనర్ల నియమించటం జరుగుతుందన్నారు. ప్రతి మండలములోనూ కాపు తెలగ బలిజ ఒంటరి కులాలను అందర్నీ ఏకం చేస్తూ సమావేశాలనుఏర్పాటు చేస్తున్నామని తెలియ జేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం పెట్టి కాపులకు 5% రిజర్వేషన్ ఇస్తామని ఆ రోజు నుంచి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా 5% రిజర్వేషన్ అమలు నోచుకోవడం లేదు ఈ రిజర్వేషన్ తొ ఎంతోమంది కాపు విద్యార్థులు భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలియజేశారు. ఇప్పటికి అయినా కూటమి ప్రభుత్వం కాపులను దృష్టిలో పెట్టుకొని ఈ రిజర్వేషన్ అమలుపరిచే దిశగా ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాపునాడు జిల్లా యువజన అధ్యక్షుడు బండారు సురేష్ కాపునాడు జిల్లా జాయింట్ సెక్రెటరీ గారా నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల చలమయ్య గంటా కన్నయ్య గాజుల కృష్ణ గంట వెంకటేశ్వర్లు శీను తదితరులు పాల్గొన్నారు.

## శంకర తీర్ధం ,అపర కర్మ క్రతు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివ శంకర తీర్థం , అపర కర్మ క్రతు భవనాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒక వేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతో మంది దాతల సహకారంతో ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. దాతలను ఆయనను శాలువాలతో సత్కరించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పలు కార్యక్రమాలకు శుక్రవారం హాజరయ్యారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కావలి గ్రామ దేవత కలుగోళ శంభావి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థాన పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. రాజువారి చింతలపాలెం కు చెందిన చేజర్ల కోటిలింగం – వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారి చింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెం కు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం నివాసానికి చేరుకొని మణిదీప్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.. శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కావలి గ్రామ దేవత కలుగోళ శంభావి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంకు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థాన పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. రాజువారి చింతలపాలెం కు చెందిన చేజర్ల కోటిలింగం – వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారి చింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెం కు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం వారి నివాసానికి చేరుకొని మణిదీప్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**నమస్తే హైదరాబాద్ :** పెద్ద బజారు లోఉన్న శ్రీ కోదండ రామాలయంలో ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంనందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయ అర్చకులు అనిల్ స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని చందనంతో, కరెన్సీ నోట్లతో కన్నుల పండుగగా అలంకరించారు. మద్దాలి సుబ్రహ్మణ్యం ధర్మపత్ని శశికళ వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అమ్మవారికి ఉదయం పంచామృతాభిషేకం, కుంకుమ పూజ నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మహిళలకు శ్రావణ శుక్రవారం ఎంతో పవిత్రమైనదని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం లో పాల్గొన్నా, శ్రీ లక్ష్మీదేవికి పూజలు నిర్వహించినా సకల శుభాలు జరుగుతాయని అన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మద్దాళి సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## బిడ్డను హత్య చేసి డస్ట్‌బిన్‌లో పడేసిన మహిళ.. కట్‌చేస్తే..

ఇంట్లోని బాత్‌రూమ్‌లో ఓ బిడ్డకు జన్మనిచ్చిన మహిళ.. శిశువు గొంతునొక్కి దారుణంగా హత్యచేసిన ఘటన దేశ రాజధాని ఢిల్లీలో వెలుగు చూసింది. పారిశుద్య సిబ్బంది గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు సదరు మహిళను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి చెందిన 26 ఏళ్ల రోష్ని అనే మహిళకు 2019లో ఒక వ్యక్తితో పెళ్లి జరిగింది. అయితే కొన్ని కారణాల వల్ల ఆమె అతనితో విడిపోయి ఢిల్లీలోని పటేల్ నగర్‌లో ఒక ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో తమ గ్రామానికి చెందిన ఒక యువకుడితో ఆమె ప్రేమలో పడింది. ఈ క్రమంలో తమ బంధువుల పెళ్లి కోసం యూపిలోని తమ గ్రామానికి వెళ్లిన సదరు మహిళ అక్కడ తన ప్రియుడితో శారీరకంగా కలిసింది. ఇక పెళ్లి తంతు ముగిసిన తర్వాత మళ్లీ ఢిల్లీకి తిరిగి వచ్చి పనికి వెళ్లడం స్టార్ట్ చేసింది. అయితే ఢిల్లీకి చేరుకున్న కొన్ని రోజులకు



ఆమె గర్భం దాల్చినట్టు తెలిసింది. దీంతో వెంటనే ఈ విషయాన్ని తన ప్రియుడికి చెప్పింది. అయితే ఈ విషయంలో తాను ఏమి చేయలేనని ప్రియుడు చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో ఏం చేయాలో సదరు మహిళకు అర్థం కాలేదు. తన గర్భవతి అన్న విషయం తన ఇంటి ఓనర్స్ నుంచి దాచేందుకు తనకు కడుపులో సమస్య ఉన్నట్టు చెప్పింది. అమెను నెలలు నిండుతున్న క్రమంలో ఆమె పనిచేసి ఇంటి యజమానులు కుటుంబంతో సహా బయటకు వెళ్లారు. అయితే అదే సమయంలో రేష్మకి నొప్పులు రావడం స్టార్ట్ అయ్యాయి. దీంతో ఆమెకు ఇంట్లోని బాత్‌రూమ్‌లో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఈ విషయం బయటకు తెలిస్తే ఏం జరుగుతుందోనని భయపడిన ఆమె శిశువును గొంతునొక్కి హత్య చేసింది. ఆ తర్వాత శిశువు మృతదేహాన్ని కవర్‌లో పెట్టి అపార్ట్ ఆవరణలో ఉన్న ఒక డస్ట్‌బిన్‌లో పడేసింది. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే రెండ్రోజుల తర్వాత చెత్త తీసుకెళ్లేందుకు వచ్చిన పారిశుద్య కార్మికులు డస్ట్‌బిన్‌లో శిశువు మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న ఇంటి యజమానికి పోలీసులు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం కోసం హాస్పిటల్‌కు తరలించారు. ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం సదరు మహిళను అరెస్ట్ చేశారు.

# సిఎంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కందుకూరు ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం కలిశారు.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు.
ప్రధానంగా. కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం,గతంలో సీఎం కందుకూరు పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి కేటాయించిన రూ 50 కోట్ల నిధులు వాటి అభివృద్ధి పనుల గురించి,గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు,వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి %ా% నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

# పాత్రికేయుని కుమార్తె డా.ప్రతిభకు ప్రముఖుల ఆశీర్వచనాలు





**నమస్తే హైదరాబాద్ :** సీనియర్ పాత్రికేయులు కామేపల్లి రమణయ్య ,భిక్షావతిల కుమార్తె డాక్టర్ ప్రతిభ వివాహ సందర్భంగా శుక్రవారం పలువురు ప్రముఖులు ఆమెను కలసి ఆశీర్వదించారు. డాక్టర్ ప్రతిభకు బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపాలిటీ ఓలేటి మధుసూదన్ రావు కుమారుడు డాక్టర్ అవినాష్ తో శనివారం రేపల్లెలో వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో పట్టణంలోని సాయి నగర్ లో వధువు స్వగృహం లో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి డాక్టర్ ప్రతిభను ఆశీర్వదించారు. అద్దంకి పశు సంవర్ధకశాఖ సహాయసంచా లకులు డాక్టర్ కే. బ్రహ్మయ్య,ఆర్టిసి డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసరావు సి ఐ శ్యాంప్రసాద్, ఏఈ సిహెచ్.శ్రీనివాసరావు, నాగరాజుతో పాటు ప్రాంతీయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు సౌమ్యస్రవంతి, డాక్టర్ జి వెంకటేష్, మద్దిపాడు మండలం కొలచన కోట జూనియర్ పశు వైద్య అధికారి ని బొప్పూడి అనుపమ, టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల లెక్చరర్ బాబురావు,వార్త నెల్లూరు బిఎమ్ బాలసుబ్రమణ్యం కావలి రిపోర్టర్ మస్తాన్వలి కందుకూరు రిపోర్టర్ రమేష్,సీనియర్ పాత్రికేయులు కే హరిబాబు, ఎన్ కోటేశ్వరరావు, చక్కా కేశవరావు కంచర్ల మల్లికార్జున్, బి ప్రసాదరావు %వా% నరసింహారావు, మాల్యాద్రి వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహము, వైసీపీ మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం, వైసీపీ నాయకులు ఇ ర పని అంజయ్య, గుత్తా గోపి, పరిటాల సింగయ్య, టెలికాం డైరెక్టర్ గుర్రం మాల్యాద్రి, తెదేపా మాలకొండ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, సీనియర్ అడ్వకేట్స్ కే హరి కోటేశ్వరరావు, కే సూర్య ఆంజనేయులు, లింగసముద్రం ఎంపీపీ పెన్నా కృష్ణయ్యతోపాటు వలేటివారిపాలెం లింగసముద్రం కందుకూరు మండలాల నుంచి భారీ సంఖ్యలో రాజకీయాల కతీతంగా పలువురు హాజరై వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# మాగులూరి ఫౌండేషన్ ను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**నమస్తే హైదరాబాద్ :** ఎన్నో సంవత్సరాలుగా.. పేద గ్రామీణ రైతు కుటుంబాల వందలాది మంది విద్యార్థులకు చేయూతనిస్తూ, వారి భవితకు అండగా నిలుస్తూ మాగులూరి ఫౌండేషన్ కార్యాచరణ కొనసాగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాగులూరి భానుప్రకాష్ తెలిపారు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమంలో భాగంగా తలపెట్టిన %ూ%-4 పథకంపై ప్రవాసులతో ముఖ్యమంత్రి ఆన్ లైన్ సమావేశం నిర్వహించారు. అమెరికా నుండి భాను మాగులూరి మాట్లాడుతూ పేద గ్రామీణ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉపకార వేతనాలు, లాప్ టాప్ లు, ప్రేరణా తరగతులు.. వారి ఆరోగ్యం దృష్ట్యా ఉచిత హెల్త్ క్యాంపు, కంటి క్యాంపులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీలకు ఉచిత పౌష్టికాహారం.. ఇలా వందలాది కార్యక్రమాలతో ఇలా సమయం, శ్రమతో పటు కష్టార్జితమైన ధనం వెచ్చిస్తూ మాగులూరి ఫౌండేషన్ ప్రస్థానం ఎన్నో సంవత్సరాలుగా సాగుతుందన్నారు. మూడు నిమిషాల పాటు పూర్తిగా విన్న చంద్రబాబు స్పందిస్తూ అవగాహనతో, బాధ్యతతో చేస్తున్న ఈ గొప్ప స్వచ్ఛంద ప్రయత్నాన్ని, ఒక ఎన్నారైగా ఇక్కడ లేకపోయినా.. నిత్యం గ్రామీణ విద్యాభివృద్ధి, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాల నిర్వహణను మెచ్చుకొని ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తితో ముందుకెళ్లాలని, పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ సాగుతున్న ఎన్నారై మాగులూరి భానుప్రకాష్ సేవలను అభినందించారు.

# సిపిఐ పట్టణ కమిటీ సమావేశం



**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణ సహాయ కార్యదర్శి లెనిన్ అధ్యక్షతన నిర్వహించారు ఇట్టి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపితే ప్రధాని నరేంద్ర మోడీ అడ్డుపడుతున్నారని తమిళనాడుకు ఇచ్చిన విధంగా 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్రం చిత్తశుద్ధితో వ్యవహరించాలని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎండి యూసుఫ్, పాండరయ్య, వీరయ్య, సుజాత, విజయ, కౌసల్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నారాయణ స్కూల్ లో వరలక్ష్మీ వ్రతం

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డులో గల నారాయణ స్కూలులో శుక్రవారం వరలక్ష్మి పూజలో ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి పాల్గొన్నారు. తధానంతరం మాట్లాడారు వరాలు ఇచ్చే తల్లిగా వరలక్ష్మీ అని ,ఈ పండగ హిందూ మతానికి చాలా పవిత్రమైనది, విశిష్టమైనది అమ్మవారిని పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి,శిక్షణ , ప్రేమ , కీర్తీ, శాంతి, సంతోషం,శక్తి లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.



# శ్రావణ శుక్రవారం సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు





**నమస్తే హైదరాబాద్ :** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండలంలోని అమ్మవారి దేవాలయాలు భక్తులతో కళకళల్లాయి. మండల కేంద్రమైన పెద్దవడుగూరు గుత్తి రోడ్డు సుంకులమ్మ దేవాలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూజారి నాగభూషణ మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్టలక్ష్ములను పూజించినంత ఫలితం దక్కుతుందని భక్తుల నమ్మకం. ఈ పర్వదినాన్ని పెద్దవడుగూరు మండలంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో పూజారి నాగభూషణ, జెడ్ నాగిరెడ్డి, విరుపాపురం రామకృష్ణ, ఆచారి బుజ్జయ్య, శేఖర్, గోపాల్, కదిరప్ప, వీరశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...


# లౌడ్ సైలెన్సర్లపై ఉక్కుపాదం మోపిన కందుకూరు ఎస్సై శివ నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** , పట్టణములోనీ మోడిఫైడ్ సైలెన్సర్ , మోడీ పైడి నెంబర్ ప్లేట్స్ తో తిరుగుతున్న వాహనాలకు చలానా విధించారు.నెంబర్ ప్లేట్స్ ,సైలెన్సర్లను తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ శివ నాగరాజు ఆయన మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్ చేయరాదని, వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

# చిలుకూరు గ్రామ సొసైటీలో యూరియా పంపిణీలో అవకతవకలు


## సొంత బంధువులకి యూరియా పంపిణీ చేస్తున్న పాలకవర్గం




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామ సొసైటీలో నిన్న జరిగిన యూరియా పంపిణీలో పాలకవర్గం, మరియు అధికారులు తమ బంధువులకు తమ అనుచరులకు యూరియా పంపిణీ చేస్తున్న సొసైటీ యజమాన్యం. చిన్న,సన్న కారు రైతులకు దక్కని పరిస్థితి దీనిపై గ్రామ ప్రజలు మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. చేసినవారు భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీను గౌడ్, మరియు భారతీయ కమ్యూనిస్టు పార్టీ గ్రామ సహాయ కార్యదర్శి బాలే బోయిన రవి గౌడ్, మరియు రైతులు కోలా శ్రీనివాస్ గౌడ్, కాసాని గోపి గౌడ్, బాల పైన గోపి, కొండ గోవర్ధన్ వీరందరూ కలిసి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది . దీనిపై వెంటనే అధికారులు స్పందించి తగు విచారణ జరిపించి రైతులకు సరైన న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

# అమెరికా నుంచి మరోసారి భారత్-పాక్ సీజ్‌ఫైర్ మాట! ఎంత చెప్పినా వీళ్లు మారరా?

భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో అమెరికా ప్రత్యక్షంగా జోక్యం చేసుకుందని అని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు అణ్వాయుధ పొరుగు దేశాల మధ్య సంధికి మధ్యవర్తిత్వం వహించడంలో సహాయం చేశారని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పేర్కొన్నారు. మే 10 నుండి ట్రంప్ లేదా అతని అధికారులు వాణిజ్య ఒప్పందాలపై భారత్, పాకిస్తాన్‌లను బెదిరించడం ద్వారా శాంతిని నెలకొల్పడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని పదే పదే పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్ యుద్ధానికి దిగినప్పుడు మేం ప్రత్యక్షంగా పాల్గొన్నాం. అధ్యక్షుడు ట్రంప్ శాంతిని సాధించగలిగారు అని గురువారం రూబియో తెలిపారు. ట్రంప్‌ను శాంతి అధ్యక్షుడు అని అభివర్ణిస్తూ, ట్రంప్ శాంతికి కట్టుబడి ఉన్నారని అన్నారు. కంబోడియా-థాయిలాండ్ శాంతిలో ట్రంప్ పాత్ర కీలకమని రూబియో పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర ప్రధాన ఘర్షణల సమయంలో, ముఖ్యంగా కంబోడియా, థాయిలాండ్ మధ్య అశాంతి సమయంలో శాంతిని నిర్ధారించడంలో డోనాల్డ్ ట్రంప్ పాత్రను మార్కో రూబియో కూడా గుర్తించారు. జూలై 24న కంబోడియా, థాయిలాండ్ మధ్య టాముయెన్ థామ్ ఆలయం, సురిన్, ఉబోన్, రాట్చథానితో సహా చుట్టుపక్కల ప్రాంతాల సమీపంలోని వారి దీర్ఘకాల వివాదాస్పద సరిహద్దులో భారీ అశాంతి చెలరేగింది. ల్యాండ్‌మైన్ పేలిన తర్వాత వివాదం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్తాన్ మధ్య శత్రుత్వాన్ని ముగించాలన్న అమెరికా చర్చలలో మూడవ పక్షం ప్రమేయం లేదని భారత్ వాదిస్తోంది. అయినా కూడా అమెరికా నుంచి మధ్యవర్తిత్వ వ్యాఖ్యలు మాత్రం ఆగడం లేదు.



# సినిమా



## నాగార్జున, వర్మ కల్ట్ మూవీ శివ రీరిలీజ్..

సూపర్ స్టార్ రజినీకాంత్, డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తున్న లేటేస్ట్ మూవీ కూలీ. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ చిత్రాన్ని ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఇందులో అమీర్ ఖాన్, నాగార్జున, ఉపేంద్ర వంటి స్టార్ హీరోలు ముఖ్య పాత్రలు పోషిస్తుండడంతో ఈ సినిమాపై మరింత హైప్ నెలకొంది. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచగా.. ఎప్పుడెప్పుడు ఈ మూవీ రిలీజ్ అవుతుందా అని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఇదిలా ఉంటే.. కూలీ సినిమాతోపాటు అభిమానులకు మరో సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు నాగార్జున. తాజాగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓ వీడియో షేర్ చేశారు. అదెంటంటే.. నాగార్జున ఎవర్ గ్రీన్ కల్ట్ మూవీ శివ చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నారు.అక్కినేని నాగార్జున, ఆర్జీవీ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ శివ. 1990లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ అయి ఇప్పటికే 35 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఈ సినిమా రోజులను గుర్తుచేసుకుంటూ ఓ ట్వీట్ చేశారు నాగార్జున. ఇప్పుడు ఉన్న టెక్నాలజీతో ఈ సినిమాను మరోసారి అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి అత్యాధునిక 4కె డాల్బీ అట్మాస్ సౌండ్‌తో ఈ సినిమాను రీరిలీజ్ చేయనున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఓ వీడియో షేర్ చేస్తూ శివ రీరిలీజ్ విషయాన్ని వెల్లడించారు.రజినీకాంత్ హీరోగా నటిస్తున్న కూలీ సినిమా విడుదల రోజునే థియేటర్లలో శివ ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. అటూ కూలీ సినిమాతోపాటు ఇటు శివ ట్రైలర్ తో అభిమానులకు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నారు నాగ్. త్వరలోనే శివ రీరిలీజ్ డేట్ ప్రకటిస్తామని తెలిపారు. ఇక నాగార్జున ట్వీట్ కు డైరెక్టర్ వర్మ సైతం కంగ్రాట్స్ అంటూ పోస్ట్ చేశారు.



## అందం, ఆరోగ్యం కోసం బీట్‌రూట్ ఎక్కువగా తీసుకుంటున్నారా..?

బీట్‌రూట్ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు, నైట్రేట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. ఇది శక్తిని పెంచుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. అయితే, బీట్‌రూట్ జ్యూస్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా, ఇది కొన్ని దుష్ప్రభావాలను కూడా కలిగి ఉంటుందని చెబుతున్నారు. అందువల్ల, ఏ సందర్భాలలో బీట్‌రూట్ రసం తీసుకోవడం సరైనది కాదో ఇక్కడ తెలుసుకుందాం..బీట్‌రూట్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్ పెరుగతుంది. ఇది కిడ్నీల్లో రాళ్లను పెంచుతుంది. ఎక్కువ తీసుకోవడం వల్ల కడుపులో అజీర్తి చేస్తుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. కొంతమందికి గొంతునొప్పి, దురద కూడా తీసుకువస్తుంది. కొంతమందికి గొంతునొప్పి, దురద కూడా తీసుకువస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, దీనిని ఎక్కువగా తాగడం వల్ల రక్తపోటు బాగా తగ్గుతుంది. ఇలాంటప్పుడు బీట్‌రూట్ ఎక్కువగా తింటే తలతిరుగుడు కూడా సంభవిస్తుంది. అంతేకాదు బీట్‌రూట్‌లో గ్లైసెమిక్ సూచీ కూడా ఎక్కువగా ఉంటుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందుకే బీట్‌రూట్ ఎక్కువగా తినడం వల్ల అపానవాయువు, గ్యాస్, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. కొంతమందికి బీట్‌రూట్‌కు అలెర్జీ ఉండవచ్చు. అలెర్జీ లక్షణాలలో చర్మంపై దద్దుర్లు,



దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాపుకు కారణం అవుతుంది.

## వావ్.. చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగితే ఇన్ని లాభాలా..?



బ్లాక్ కాఫీ వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కెఫిన్ కాకుండా, బ్లాక్ కాఫీలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక అంశాలు ఉన్నాయి.

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ కొవ్వు తగ్గుతుంది. కాలేయ పనితీరు పెరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం ప్రతిరోజూ బ్లాక్ కాఫీ తాగడం వల్ల ప్రజల ఆయుష్షు పెరుగుతుందని తేలింది. మీరు దీర్ఘకాలం, ఆరోగ్యంగా జీవించాలనుకుంటే బ్లాక్ కాఫీ తీసుకోవడం ప్రారంభించవచ్చు అంటున్నారు నిపుణులు.

బ్లాక్ కాఫీ మీ ఆయుష్షును పెంచుతుందని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల మరణ ప్రమాదాన్ని తగ్గించవచ్చని జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనంలో వెల్లడించారు. ప్రతిరోజూ 1 నుండి 2 కప్పుల కెఫిన్ కలిగిన కాఫీ తాగేవారికి అన్ని కారణాల వల్ల, గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం తక్కువగా ఉంటుంది. దీని అర్థం బ్లాక్ కాఫీ మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, మీ ఆయుష్షును పెంచడంలో సహాయపడుతుంది.

బ్లాక్‌కాఫీలో న్యూరోట్రాన్సిమీటర్ ప్రేరేపించే గుణాలు ఉంటాయి. కాఫీ నాడీ వ్యవస్థను కూడా ఉత్తేజితం చేస్తుంది. ఇది ఎడ్రినాలైన్ విడుదల చేస్తుంది. దీంతో మీరు ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉంటారు. బ్లాక్ కాఫీలో క్యాలరీ కూడా తక్కువగా ఉంటాయి. ఇది మెటబాలిజం రేటును కూడా పెంచుతుంది. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి ఇది బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. కాఫీలో లభించే యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఈ అంశాలు గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. రోజుకు 1 నుండి 2 కప్పుల కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఈ పొడిని వేడి నీటిలో కలిపి తాగితే.. దెబ్బకు షుగర్ కంట్రోల్‌లోకి రావాల్సిందే..!

డయాబెటిస్ ఉన్నవారి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోకపోతే అది అనేక వ్యాధులకు దారితీస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి సులభమైన, ప్రభావవంతమైన ఇంటి నివారణ దాల్చిన చెక్క. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా తగ్గించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. దాల్చిన చెక్క నీటిని తయారు చేయడానికి సరైన పద్ధతి, తీసుకునే ఒక నిర్దిష్ట సమయం ఉంది. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం%౹%ఆయుర్వేదంలో, దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఔషధంగా పిలుస్తారు. దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఇందుకోసం దాల్చిన చెక్క నీటిని ఎలా తయారు చేయాలో ఇక్కడ చూద్దాం..ముందుగా ఒక గ్లాసు నీటిని మరిగించాలి. ఈ నీటిలో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి బాగా మరిగించాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి తాగాలి.

దాల్చిన చెక్క ప్రయోజనాలు:

ఈ మసాలా దినుసులో సిన్నమాల్డిహైడ్ వంటి క్రియాశీల సమ్మేళనాలు ఉంటాయి. ఇది శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ఇది శరీర కణాలు గ్లూకోజ్‌ను బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. గోరువెచ్చని నీటితో దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సులిన్ స్థాయిని తగ్గిస్తుంది. సమతుల్య పరిమాణంలో తీసుకోవడం వల్ల డయాబెటిస్ రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

దాల్చిన చెక్కలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, కార్బోహైడ్రేట్, ప్రోటీన్, కాల్షియం, మాంగనీస్, రాగి, జింక్, విటమిన్లు, నియాసిన్, థియామిన్, లైకోపీన్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను నయం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. గోరువెచ్చని నీటితో దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో



సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. మలబద్ధకం, అజీర్ణం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీ జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. అంతేకాదు.. మహిళల్లో ఎదురయ్యే పీరియడ్స్ సమస్యలు, కడుపు నొప్పికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

ఎప్పుడు తినాలి?:

ఉదయం ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలా కుదరకపోతే.. మీరు భోజనం తర్వాత కూడా దాల్చిన చెక్క నీరు తీసుకోవచ్చునని చెబుతున్నారు.. అయితే, ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీరు ఏదైనా మందులు తీసుకుంటుంటే, దాల్చిన చెక్క నీరు త్రాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించాలని చెబుతున్నారు. ఎందుకంటే దాల్చిన చెక్క నీటితో మందులకు ప్రతి చర్య జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## టెస్టుల్లో సిరాజ్‌నే నమ్ముకున్న టీమిండియా.. ఈ గణాంకాలు చూస్తే అవాక్కే..

భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. 5 టెస్టుల్లో 23 వికెట్లు పడగొట్టి అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. సిరాజ్ వికెట్లు తీయడమే కాకుండా..వరుసగా ఐదు టెస్టులు కూడా ఆడి..1113 బంతులు బౌలింగ్ చేశాడు.ఒకవైపు బుమ్రా సిరీస్‌లో 2 మ్యాచ్‌లు ఆడకపోయినా.. మరోవైపు ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాని ఏకైక వ్యక్తి సిరాజ్. జట్టుకు అవసరమైనప్పుడల్లా వికెట్లు తీయగలిగాడు. సిరాజ్ ఆటతీరు జట్టు విజయానికి కారణమని చెప్పడంలో సందేహం లేదు. ఇప్పుడు దీనికి మద్దతుగా వచ్చిన గణాంకాలు కూడా జట్టు విజయం లేదా ఓటమి సిరాజ్ ఆటతీరుపై ఆధారపడి ఉంటుందని వెల్లడించాయి.టెస్ట్ క్రికెట్ విషయానికి వస్తే.. టీమిండియా పూర్తిగా సిరాజ్‌పై ఆధారపడి ఉన్నట్లు అనిపిస్తుంది. సిరాజ్ టెస్ట్ కెరీర్ గణాంకాలు కూడా అదే చెబుతున్నాయి. సిరాజ్ ఇప్పటివరకు తన టెస్ట్ కెరీర్‌లో 22 టెస్టులు గెలిచి 24 మ్యాచ్‌ల్లో ఓడిపోయాడు. మిగిలిన 5 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. టీమిండియా గెలిచిన మ్యాచ్‌లలో సిరాజ్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. జట్టు గెలిచిన 22 మ్యాచ్‌ల్లో సిరాజ్ 76 వికెట్లు పడగొట్టాడు.అదేవిధంగా సిరాజ్ 24 మ్యాచ్‌ల్లో ఓడిపోయిన మ్యాచ్‌ల్లో కేవలం 32 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. సిరాజ్ డ్రా అయిన 5 మ్యాచ్‌ల్లో కేవలం 15 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు గెలిచిన మ్యాచ్‌ల్లో నాలుగు సార్లు ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టాడు. తాను డ్రా అయిన మ్యాచ్‌ల్లో ఒక్కసారి మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఆశ్చర్యకరంగా సిరాజ్ ఎప్పుడూ టీమిండియా ఓడిపోయిన టెస్ట్ మ్యాచ్‌లో




ఐదు వికెట్లు పడగొట్టలేదు.ఓవల్ టెస్ట్ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 6 పరుగుల తేడాతో ఓడించడంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన సిరాజ్, ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఆసియా కప్‌లో ఆడతాడో లేదో ఇంకా ఖచ్చితంగా తెలియదు. ఆసియా కప్ తర్వాత టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉన్నందున టీమ్ మేనేజ్‌మెంట్ సిరాజ్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చని చెబుతున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..